- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

బుధవారం
2-09-2026

సంపుటి : 01 సంచిక :162 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE162 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha



కన్నీటిలో నేపాల్..

విధ్వంసం నుంచి ఇంకా కోలుకోని నేపాల్

- వెయ్యి దాటిన మృతుల సంఖ్య
- గల్లంతైన వారు 4వేలకు పైమాటే..
- వేలాది మంది ఆచూకీ కోసం ఎదురుచూపులు
- శిథిలాల కిందే వేలాది ప్రాణాలు..
- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

03

హిమాలయాల్లో విరుచుకుపడిన వరదలు నేపాల్‌ను శోకసంద్రంలో ముంచేశాయి. దేశంలో మృతుల సంఖ్య 987కు చేరగా, చైనాలో మరో 16 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఈ విపత్తు బలుల సంఖ్య వెయ్యి దాటింది. నాలుగు వేల మందికిపైగా గల్లంతవడంతో వేలాది కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి. ఏడో రోజైనా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శిథిలాలు, మట్టి, నీటితో నిండిపోయిన ప్రాంతాల్లో వేలాది మంది సిబ్బంది గాలింపు చేపడుతున్నారు. ముఖ్యంగా హైడ్రోపవర్ ప్రాజెక్టుల వద్ద వందలాది మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండవచ్చన్న అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావానికి ఈ విపత్తు మరో పెచ్చరికగా మారగా, గల్లంతైన వారి ఆచూకీ కోసం నేపాల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వేలాది కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.



03

మళ్లీ గ్యాస్ మంటలు

- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు
- 19 కేజీల సిలిండర్‌పై రూ.9.50 పెరుగుదల
- 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో మార్పు లేదు
- సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ధరలు

వేటు ఎవరిపై.. సీటు ఎవరికి?

కొండా సురేఖపై వీడని ఉత్కంఠ

- హస్తినకు మారిన రాష్ట్ర రాజకీయం
- కెసి వేణుగోపాల్‌తో గంటకు పైగా సిఎం రేవంత్‌రెడ్డి మంతనాలు
- అధిష్టానం ఆదేశంతో ఢిల్లీకి చేరుకున్న మంత్రి కొండా సురేఖ
- కొండా, చిన్నారెడ్డి ఉద్వాసనపై ఊహాగానాలు
- నామినేటెడ్ పోస్టుల భర్తీ, మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణపైనా చర్చ
- నేడు సిఎం, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో చర్చించనున్న కెసి

/హైదరాబాద్ సెప్టెంబర్ 1 (మహాప్రభ
రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చిచ్చు, తదనంతరం కాంగ్రెస్‌లో నెలకొన్న రాజకీయం అనూహ్యంగా ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో మంగళవారం సాయంత్రం గంటకుపైగా చర్చించారు. మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డితో కలిగిన తలనొప్పి, రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఆవశ్యకత, నామినేటెడ్ పోస్టులతో చర్చించారని సమాచారం. మంత్రి కొండా సురేఖ వివాదం కొత్తదేమీ కాదని గతంలోనూ రెండు పర్యాయాలు తలనొప్పి తెచ్చి పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయనకు చెప్పినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

-మిగతా 3 లో





స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (మహాప్రభ
భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని

-మిగతా 3 లో



03

మా జీవనాధారాన్ని భారత్ ఆపేసింది..

- సింధు జలాల నిలిపివేతపై పాక్ ఆగ్రహం
- సింధు జలాల ఒప్పందంపై ముదురుతున్న వివాదం
- అంతర్జాతీయ వేదికలపై పాక్ గగ్గోలు
- నీటిని ఆయుధంగా వాడొద్దన్న షాబాజ్ షరీఫ్
- హేగ్ కోర్టు నిర్ణయాన్ని తిరస్కరించిన భారత్
- ఒప్పందాన్ని నిలిపివేసే నిర్ణయం కొనసాగుతుందన్న భారత్
- ఇరు దేశాల మధ్య మరింత పెరగనున్న దౌత్య ఉద్రిక్తతలు



గణేష్ ఉత్సవాలు సజావుగా

నిర్వహించాలి

- అన్ని మండపాలకూ ఉచిత విద్యుత్.. 700 ప్రత్యేక బస్సులు
- ఉత్సవాల నిర్వహణకు శాఖల మధ్య సమన్వయం
- సింగిల్ యూజ్ ప్లాస్టిక్, డీజేల వినియోగంపై నిషేధం
- పర్యావరణహితంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి
- హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో పటిష్ట బందోబస్తు
- 24 గంటలూ పారిశుద్ధ్యం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి
- నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, లైఫ్‌బోట్లు సిద్ధం
- ఫిట్‌నెస్ ఉన్న ఆర్టీసీ బస్సులనే వినియోగించాలి
- మెట్రో సర్వీసుల వేళలు, ఫ్రీక్వెన్సీ పెంపు
- అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి

హైదరాబాద్ సెప్టెంబర్ 1 (మహాప్రభ
రాష్ట్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకూ ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, మండపాల నిర్వాహకులు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళ వారం ఉన్నతస్థాయి సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది.

-మిగతా 3 లో

హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో ఊరట

- రంగనాథ్‌ను తప్పించాలన్న గత ఆదేశాలపై స్టే
- 119 ఎకరాల ప్రభుత్వ భూముల వ్యవహారంలో కీలక పరిణామం
- డివిజన్ బెంచ్ ముందు హైడ్రా కమిషనర్ అప్పీల్
- రంగనాథ్ తరపున సీనియర్ న్యాయవాది రాజీవ్ శక్దర్ వాదనలు
- తదుపరి విచారణ నవంబర్ 3కు వాయిదా
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై కొనసాగుతున్న న్యాయపోరాటం

/హైదరాబాద్ సెప్టెంబర్ 1 (మహాప్రభ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో జీఎల్ ఆర్ 243లో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఈ కేసు విచారణలో భాగంగా హైడ్రా కమిషనర్ ను తప్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం నిలిపివేసింది. సింగిల్ జడ్జి ఇచ్చిన



-మిగతా 3 లో



03

ఉక్రెయిన్‌పై రష్యా

భీకర దాడి..

- డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడిన రష్యా
- 12 మంది మృతి.. మృతుల్లో ఒక భారతీయుడు
- కీవ్, ఒడెశాపై భారీగా దాడులు
- 200 వరకు డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడిన రష్యా
- 28 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న దాడులు
- జనావాసాల్లో ధ్వంసమైన ఇళ్లు, అపార్ట్‌మెంట్లు
- క్షతగాత్రుల్లో చిన్నారులు కూడా
- విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం
- ఉక్రెయిన్‌కు ఆర్థిక సాయం అందించేందుకు ఈయూ సిద్ధం

నీట్ నిరసనల కేసులు కొట్టివేత

విద్యార్థులు, యువతకు సుప్రీంకోర్టు భారీ ఊరట

- శాంతియుత నిరసనల్లో పాల్గొన్న వారిపై ఎఫ్‌ఐఆర్‌లు రద్దు
- ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- తీవ్ర నేరచరిత్ర ఉన్నవారిపై కేసులు కొనసాగింపు
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం
- మూడు నెలల్లోగా పరిహారం అందించాలని కేంద్రానికి ఆదేశం
- తీర్పును స్వాగతించిన నీట్ ఉద్యమ సంస్థలు
- సెప్టెంబర్ 5న తలపెట్టిన ఆందోళన విరమణ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 (మహాప్రభ
నీట్ యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల నిరసనలకు సంబంధించి నమోదైన ఎఫ్‌ఐఆర్‌లపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. శాంతియుతంగా నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, యువతపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను రద్దు చేస్తూ వారికి చట్టపరమైన ఉపశమనం కల్పించింది. అయితే తీవ్ర నేరచరిత్ర ఉన్న వ్యక్తులు, నిరసనల

-మిగతా 3 లో



ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం





దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 1 (మహాప్రభ)

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల నుంచి 10 పడకలకు డయాలసిస్ కేంద్రం విస్తరణ -- సదరం క్యాంపు, అంబులెన్స్ ప్రారంభం

త్వరలో దేవరకొండలోనే వెహికల్ రిజిస్ట్రేషన్ సేవలు.. కొత్త మండలాలకు ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలు అని అన్నారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా పలు కీలక కార్యక్రమాలు చేపట్టినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 5 పడకల సామర్థ్యంతో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ , డి.యం హెచ్ ఓ, ఆర్డిఓ, వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమనిలి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు పెంచడంతో పాటు, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

దివ్యాంగులకు సదరం సేవలు ఇక దేవరకొండలోనే

దివ్యాంగులు పింఛన్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన "సదరం సర్టిఫికెట్ కోసం గతంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేదని", దీనివల్ల దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సమస్యను గుర్తించి, దివ్యాంగులకు సేవలను వారి ఇంటి ముంగిటకు తీసుకువచ్చే ఉద్దేశంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వారానికి రెండు రోజులు సదరం క్యాంపులు నిర్వహించే విధంగా ప్రత్యేక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించినట్లు చెప్పారు.

"దివ్యాంగులు సర్టిఫికెట్ కోసం నల్లగొండకు వెళ్లాల్సిన పరిస్థితి ఇక ఉండకూడదు. ప్రయాణ ఖర్చులు, సమయం, శారీరక ఇబ్బందులు తగ్గించి.. ప్రభుత్వ సేవలు వారికి మరింత చేరువ చేయాలన్నదే మా ఉద్దేశం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ప్రారంభం

అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్టి ఎ ఆధ్వర్యంలో అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ , ఆర్డిఓ, వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఒక్క నిమిషం కూడా ఎంతో విలువైనదని, రోగులను సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రోగుల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ వైద్య వ్యవస్థ ప్రధాన లక్ష్యంగా ఉండాలని, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దేవరకొండలో వైద్య సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధితో తనకు ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. 2009లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి కృషి చేశానని తెలిపారు. అనంతరం ప్రభుత్వ స్థాయిలో జరిగిన ప్రయత్నాలతో ఆసుపత్రి విస్తరణకు మార్గం సుగమమైందన్నారు.

గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దేవరకొండ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి విస్తరణకు కృషి చేశాను. ఇప్పుడు మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు"అని బాలు నాయక్ అన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఆర్డిఓ. కార్యాలయం మిర్యాలగూడలో ఉండగా, దేవరకొండకు ఆర్డిఓ కార్యాలయం తీసుకురావడానికి తాను చేసిన కృషి ఫలించిందని గుర్తుచేశారు.

ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖల కోసం వేర్వేరు ప్రాంతాలకు తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని శాఖల సేవలు అందే విధంగా ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

వాహన రిజిస్ట్రేషన్ సేవలు కూడా దేవరకొండలోనే

ప్రస్తుతం దేవరకొండ నియోజకవర్గ ప్రజలు వాహనాల రిజిస్ట్రేషన్ తదితర పనుల కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల ప్రజలకు సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

దేవరకొండ ప్రజలు వాహన రిజిస్ట్రేషన్ కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేశాం. త్వరలోనే దేవరకొండలోనే సంబంధిత కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తాం"అని తెలిపారు.

"దేవరకొండ అభివృద్ధే లక్ష్యం"

రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో దేవరకొండ నియోజకవర్గానికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.

"ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నాం. వైద్యం, విద్య, సాగునీరు, రహదారులు, తాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ప్రతి రంగంలో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. నా హయాంలోనే సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధి పనులు పూర్తి చేసి దేవరకొండను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాను"అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా, అందుబాటులో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ , డి.మం హెచ్. ఓ, దేవరకొండ ఆర్ డి ఓ. పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, దేవరకొండ మండల అధ్యక్షుడు మరుపాకుల సురేష్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆర్టిఐ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సి.పి.ఎస్ వద్దు.. ఓ.పి.ఎస్ ముద్దు

-ఎల్లారెడ్డిలో ఉద్యోగుల నల్ల బ్యాడ్జీల నిరసన

-సి.పి.ఎస్ రద్దు చేసి.. ఓ.పి.ఎస్ పునరుద్ధరించాలని డిమాండ్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1, (మహాప్రభ)

సి.పి.ఎస్ విద్రోహ దినం సందర్భంగా TGEJAC పిలుపు మేరకు ఎల్లారెడ్డి MRO కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. TNGOs అధ్యక్షుడు మహిపాల్, కార్యదర్శి శరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు సి.పి.ఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం (ఓ.పి.ఎస్)ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి.పి.ఎస్ వల్ల ఉద్యోగుల పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులకు గౌరవప్రదమైన, భద్రమైన పెన్షన్ అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "సి.పి.ఎస్ రద్దు చేయాలి.. ఓ.పి.ఎస్ పునరుద్ధరించాలి" అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం TGEJAC ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమాలకు ఉద్యోగులంతా ఐక్యంగా మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎచ్+ూం నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందించాలి

-- బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



దేవరకొండ సెప్టెంబర్ 1 (మహాప్రభ)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.....విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫామ్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, వారికి అవసరమైన యూనిఫామ్స్ను సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాల్సి ఉండగా, నాలుగు నెలలు గడిచినా వాటి పంపిణీ జరగకపోవడం బాధాకరమన్నారు. దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బొడ్డుపల్లి కృష్ణ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులందరికీ వెంటనే యూనిఫామ్స్ అందించాలని, విద్యార్థుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 1(మహాప్రభ)

ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.....రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని సూచించారు.బోనాల పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివి ఎన్.రెడ్డి, స్థానిక కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,కేతవత్ రుప్లా నాయక్,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసీరామ్, వడత్య బాలు,కేతవత్ హరిలాల్,అంబటి లోకేష్,బొడ్డుపల్లి వెంకటయ్య,విజయ్,ఇస్తారి,అంజి, జేపాల్,నాగార్జున,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలి.

-జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేయుట.



దేవరకొండ సెప్టెంబర్ 1 (మహాప్రభ

సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 657 గల ప్రభుత్వ భూమి కొంతమంది అక్రమంగా కబ్జా చేస్తూ ప్లాట్ల రూపంలో హద్దురాళ్ళు నిర్ణయించి, కొంతమంది ఇండ్లు నిర్మాణం చేసుకొని అక్రమంగా కబ్జాకు గురి అవుతుందని దేవరకొండకు వచ్చిన జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కు ఇట్టి భూమిని కాపాడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీలో డిండి హైవే రోడ్, ఎల్ఐసి ఆఫీస్ వెనుక భాగాన బంజారా కాలనీ కి తూర్పు భాగాన ఉన్నటువంటి ప్రభుత్వ భూమి కొంతమంది దళారులు, భూ కబ్జాదారులు అక్రమంగా భూమిని ఆక్రమించుకొని కొన్ని ప్లాట్ల రూపంలో హద్దులు నిర్ణయించి ఇతరులకు విక్రయిస్తున్నారని, కొంతమంది గృహ నిర్మాణం చేసుకొని, ప్రభుత్వ భూమిని కాజేస్తున్నారని, దీనివల్ల రోజురోజుకీ ఆ ప్రాంతంలో భూకబ్జా అక్రమ దారుల సంఖ్య పెరిగిపోతుందని గతంలో ఈ విషయంలో ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ వారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి పర్యవేక్షణ, స్పందనలేదని జిల్లా కలెక్టర్ కి తెలపరిచాము. ఆయన స్పందించి ఎంక్వయిరీ చేసి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తెలిపారు. ఖచ్చితంగా జిల్లా కలెక్టర్ అక్రమ దారుల నుంచి భూమి స్వాధీనం చేసుకొని ప్రజాప్రయోజనాల దృశ్య ఉపయోగం లోకి తెస్తారని, కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, పున్న బిక్షమయ్య, మునగాల గణేష్, ఏనుగుల వెంకటేష్ తదితరులు ఉన్నారు

పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు వెంటనే మంజూరు చేయాలి

పీఆర్సీ, పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలి



సెప్టెంబర్ 1 (మహాప్రభ

ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్స్ రెండవ P.R.C మరియు పెండింగులో వున్న 6 DA లు వెంటనే మంజూరు చేయాలి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్స్ జీత, బత్యాలు, పెండింగు బిల్లులు, P.R. C మరియు 6 DA లు మంజూరు విషయంలో మూడు సంవత్సరాలు పెండింగులో పెట్టడం వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరుచున్నాము అని ఈ రోజు జరిగిన పెన్షనర్స్ TGEJAC పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ కార్యవర్గం, సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్నామని అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి,కోశాధికారి పంగునూరు లింగయ్య తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల నారాయణ రెడ్డి, కార్యవర్గం సభ్యులు, సభ్యులు పాలుగోని నిరసన తెలియజేసినారు.

శ్రావణమాసంలో రామాయంపేటలో జోరుగా వరలక్ష్మి వ్రతాలు



రామాయంపేట సెప్టెంబర్ 1 మహాప్రభ

రామాయంపేటలో శ్రావణమాసం సందర్భంగా ఘనంగా రామాయంపేట పట్టణ ప్రజలు వరలక్ష్మి వ్రతాలు చేశారు భక్తిశ్రద్ధలతో పూజలు ఘనంగా నిర్వహించారు

మళ్లీ గ్యాస్ మంటలు

- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు
- 19 కేజీల సిలిండర్‌పై రూ.9.50 పెరుగుదల
-- 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో మార్పు లేదు
- సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ధరలు



న్యూఢిల్లీ
నెల ప్రారంభంలోనే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.9.50 చొప్పున ధర పెంచాయి. దీంతో రెస్టారెంట్లు, హోటళ్లు, దాబాలు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర వాణిజ్య సంస్థలపై ఇంధన వ్యయం కొంత మేర పెరగనుంది. కొత్త ధరల ప్రకారం.. ఢిల్లీలో 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,738 నుంచి రూ.2,747.50కి పెరిగింది. చెన్నైలో రూ.2,906గా ఉన్న ధర తాజాగా రూ.2,916.50కి చేరింది. ఇతర నగరాల్లో స్థానిక పన్నులు, ఇతర ఛార్జీల ఆధారంగా ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉండొచ్చని చెబుతున్నారు. కమర్షియల్ ఎల్పీజీ ధరలు పెరిగినప్పటికీ.. సాధారణ గృహ వినియోగదారులకు మాత్రం ఊరట లభించింది. 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరలో సెప్టెంబర్ 1 నుంచి ఎలాంటి మార్పు లేదు. తాజా ధర పెరుగుదల కేవలం వాణిజ్య సిలిండర్లకే వర్తిస్తుంది. దీంతో ఇంట్లో వంట కోసం గ్యాస్ ఉపయోగించే వినియోగదారులపై తక్షణంగా అదనపు భారం పడలేదు.
వ్యాపారాలపై ఎంత ప్రభావం ఎంతంటే..
ఒక్కో సిలిండర్‌పై రూ.9.50 పెంపు పెద్ద మొత్తంగా కనిపించకపోయినా.. రోజుకు పలు సిలిండర్లు వాడే వ్యాపార సంస్థలకు నెలవారీగా అదనపు ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రెస్టారెంట్లు, హోటళ్లు, దాబాలు, బేకరీలు, స్వీట్ షాపులు వంటి సంస్థలు కమర్షియల్ ఎల్పీజీపై ఎక్కువగా ఆధారపడతాయి. ఇంధన ఖర్చులు పెరిగితే భవిష్యత్తులో ఆహారం, ఇతర సేవల ధరలపై కూడా కొంత ప్రభావం పడే అవకాశం ఉంది. నిజానికి 2026లో వాణిజ్య ఎల్పీజీ ధరల్లో పలుమార్లు ధరల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆగస్టులో కమర్షియల్ సిలిండర్ ధరలు గణనీయంగా తగ్గగా.. అంతకుముందు జులైలోనూ ధర తగ్గింపు నమోదైంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్‌లో తాజాగా రూ.9.50 పెంపు జరిగింది. గత తగ్గింపులతో పోలిస్తే ఈసారి పెరుగుదల స్వల్పంగానే ఉన్నప్పటికీ.. వాణిజ్య వినియోగదారులపై అదనపు వ్యయభారం పడనుంది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఎల్పీజీ ధరలను సమీక్షిస్తుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు, విదేశీ మారకద్రవ్యం విలువ, ఇతర వ్యయాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ధరల్లో మార్పులు చేస్తాయి. అందుకే సిలిండర్ బుక్ చేసుకునే ముందు తమ నగరానికి వర్తించే తాజా ధరను వినియోగదారులు, వ్యాపార సంస్థలు పరిశీలించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా సెప్టెంబర్ 1 నుంచి కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు స్వల్పంగా పెరగ్గా.. గృహ వినియోగ ఎల్పీజీ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేకపోవడం సాధారణ వినియోగదారులకు ఊరటనిచ్చింది.

స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

మొదటి తరువాయి

మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

మా జీవనాధారాన్ని భారత్ ఆపేసింది..

-సింధు జలాల నిలిపివేతపై పాక్ ఆగ్రహం
-సింధు జలాల ఒప్పందంపై ముదురుతున్న వివాదం
-అంతర్జాతీయ వేదికలపై పాక్ గగ్గోలు
-నీటిని ఆయుధంగా వాడొద్దన్న షాబాజ్ షరీఫ్
-హేగ్ కోర్టు నిర్ణయాన్ని తిరస్కరించిన భారత్
-ఒప్పందాన్ని నిలిపివేసే నిర్ణయం కొనసాగుతుందన్న భారత్
-ఇరు దేశాల మధ్య మరింత పెరగనున్న దౌత్య ఉద్రిక్తతలు

షాంఘై
భారత్--పాకిస్తాన్ మధ్య సింధు జలాల ఒప్పందంపై వివాదం మరింత ముదురుతోంది. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంపై పాకిస్తాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై పదేపదే ప్రస్తావిస్తున్న పాకిస్తాన్.. తాజాగా షాంఘై సహకార సంస్థ సదస్సులోనూ లేవనెత్తింది.



2026-27 సంవత్సరానికి ఎస్ సి ఓ అధ్యక్ష పదవిని పాకిస్తాన్ చేపట్టిన నేపథ్యంలో బిష్కెక్‌లో జరిగిన ఎస్ సి ఓ దేశాధినేతల మండలి శిఖరాగ్ర సమావేశంలో పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ మాట్లాడారు. నీరు ఈ ప్రాంతానికి జీవనాధారమని పేర్కొంటూ, దానిని ఎప్పుడూ ఆయుధంగా, ఒత్తిడి సాధనంగా లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని అన్నారు. ఉమ్మడి జల వనరులకు సంబంధించిన ఒప్పందాలు అంతర్జాతీయంగా కట్టుబడి ఉండే బాధ్యతలని షాబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. అలాంటి ఒప్పందాలను ఎలాంటి షరతులు లేకుండా తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే, పాకిస్తాన్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద సమస్య, దానిపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించలేదు.
హేగ్ కోర్టు తీర్పు.. భారత్ తిరస్కరణసింధు జలాల ఒప్పందంపై ఆగస్టు 31న హేగ్ లోని కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ కీలక నిర్ణయం వెలువరించింది. 1960లో కుదిరిన సింధు జలాల ఒప్పందం అమల్లోనే ఉందని, భారత్ దాని బాధ్యతలను కొనసాగించాలని కోర్టు పేర్కొంది. అలాగే జమ్మూకాశ్మీర్ లోని రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని నిర్మాణ పనులను పరిమితం చేయాలని మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ తీర్పును భారత్ తీవ్రంగా తిరస్కరించింది. హేగ్ లోని ఈ కోర్టును తాము గుర్తించలేదని, అది చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేయబడిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. భారత సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు ఇచ్చే అధికారం ఆ కోర్టుకు లేదని పేర్కొంది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్తాన్ అంతర్జాతీయ వేదికలపై సింధు జలాల అంశాన్ని మరింత బలంగా ప్రస్తావిస్తోంది. మరోవైపు, భారత్ మాత్రం హేగ్ కోర్టు ఆదేశాలను అంగీకరించేది లేదని తేల్చి చెప్పింది. దీంతో సింధు జలాల ఒప్పందంపై ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

కన్నీటిలో నేపాల్..

-- వెయ్యి దాటిన మృతుల సంఖ్య
-- గల్లంతైన వారు 4వేలకు పైమాటే..
-- వేలాది మంది ఆచూకీ కోసం ఎదురుచూపులు
-- శిథిలాల కిందే వేలాది ప్రాణాలు..
-- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

ఖాట్మండు:
నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరద తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ జలప్రళయంలో మృతుల సంఖ్య 987కు చేరింది. చైనాలో మరో 16 మంది మరణించినట్లు సమాచారం. రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 1,000 దాటింది. 4 వేలకు పైగా మంది ఇంకా కనిపించడం లేదని అధికారులు వెల్లడించారు. విపత్తు సంభవించి ఏడో రోజుకు చేరుకున్నప్పటికీ సహాయక, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తాత్కాలిక వంతెనలను నిర్మిస్తూ బాధిత్ ప్రాంతాలకు చేరుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు 11,000 మందికి పైగా ప్రజలను రక్షించినట్లు సమాచారం. నేపాల్, భారత్, చైనా బృందాలకు చెందిన వేలాది మంది సిబ్బంది హెలికాప్టర్లు, డ్రోన్లు, భారీ యంత్రాలను ఉపయోగిస్తూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న హైడ్రోపవర్ ప్రాజెక్టులు ప్రస్తుతం రెస్క్యూ చర్యలకు ప్రధాన కేంద్రాలుగా



మారాయి.
దాదాపు 900 మంది హైడ్రోపవర్ కార్మికులు గల్లంతయ్యారని, వారిలో సుమారు 500 మంది సొరంగాల్లో చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. సొరంగాల్లోకి మట్టి, రాళ్లు, నీరు భారీగా చేరడంతో లోపలికి వెళ్లి గాలింపు చేపట్టడం అత్యంత ప్రమాదకరంగా మారింది. డ్రోన్లను ఉపయోగించి బాధితులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే సొరంగాలు మలుపులు, మట్టి, శిథిలాలతో నిండిపోవడంతో డ్రోన్లను లోపలికి పంపడం కూడా సాధ్యపడటం లేదు. కొందరు కార్మికులతో తొలుత సంబంధాలు ఏర్పడినప్పటికీ, ఆ తర్వాత వారి పరిస్థితిపై స్పష్టమైన సమాచారం లభించలేదని నివేదికలు చెబుతున్నాయి.
భారత సైన్యానికి చెందిన సాంకేతిక బృందాలు నేపాల్ సైన్యంతో కలిసి చిలౌమే, లాంగ్‌టాంగ్ ప్రాంతాల్లోని సొరంగాల్లో గాలింపు చేపట్టాయి. హిమాలయ ప్రాంతంలో వాతావరణ మార్పుల ప్రభావాన్ని అంతర్జాతీయ సమాజం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరాన్ని నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా ప్రస్తావించారు. గల్లంతైన వారిలో విదేశీయులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. నేపాల్ అధికారుల లెక్కల ప్రకారం గల్లంతైన వారిలో 583 మంది విదేశీయులు ఉన్నారు. తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం విదేశీ పౌరుల బంధువులు నేపాల్ అధికారులను సంప్రదిస్తున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ నమూనాలు, ఫోటోలు వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. వరదల్లో గల్లంతైన ఓ అమెరికా పౌరుడిని అధికారులు తాజాగా సంప్రదించగలిగారు. వరదల ప్రభావం నేపాల్ హైడ్రోపవర్ రంగాన్ని తీవ్రంగా పడింది. పలు విద్యుత్ కేంద్రాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు దెబ్బతినడంతో దేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో గణనీయమైన భాగం ప్రభావితమైంది. కొన్ని విద్యుత్ ఎగుమతులను నిలిపివేసి భారత్ నుండి విద్యుత్ దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వేటు ఎవరిపై.. సీటు ఎవరికి?

మొదటి తరువాయి

పైగా జిల్లాలోనూ ఏ ఒక్క ఎమ్మెల్యేతోనూ, పార్టీ నాయకులతోనూ సఖ్యతతో ఉండడం లేదని, ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం తన...
వేటు ఎవరికో..సీటు ఎవరికో?
కొండా దంపతులు ప్ర వర్తిస్తారని, ఇప్పుడు తాజాగా కుమార్తె కూడా జతకలిసారని ముఖ్యమంత్రి అన్నట్లు తెలిసింది. ఈ కీలకమైన అంశాలపై బుధవారం ఉదయం పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చిద్దామని కెసి వేణుగోపాల్ ముఖ్యమంత్రితో అన్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమం త్రి భట్టి విక్రమార్క బుధవారం ఢిల్లీ బయలుదేరి వెళ్ళనున్నారు. ఇదిలా ఉండగా పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు మంత్రి కొండా సురేఖ మంగళవారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమె వెళ్లిన విమానంలోనే అనుకోకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. మంగళవారం రాత్రి గంటలకు కెసి వేణుగోపాల్‌తో కొండా సురేఖ భేటీ కావాల్సి ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కెసి చర్చలు జరపడం, ఇంకా ఇతర షెడ్యూలుతో ఆయన బిజీగా ఉండడం వల్ల బుధవారం మధ్యాహ్నం కలవాలని ఆమెకు సమాచారం చేరవేసినట్లు తెలిసింది. నిజానికి కెసి వేణుగోపాల్‌కు అంతగా బిజీ షెడ్యూలు ఏమీ లేనప్పటికీ, బుధవారం మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్‌తో చర్చించిన తర్వాతే ఆమెకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని భావించినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. దూకుడు తగ్గించాలని మంత్రి కొండా సురేఖకు పార్టీ అధిష్టానం నచ్చజెబుతుందా? లేక మంత్రి పదవికి రాజీనామా చేయిస్తారా?, ఆమె చేయనంటే ఉద్వాసన చెబుతూ గవర్నర్‌కు లేఖ పంపిస్తారా? వంటి ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే కొండా సురేఖ మాత్రం తనకేమీ కాదన్న ధీమాతో కనిపించారు. తన కుమార్తె చేసిన తప్పిదంతో తనకేమీ సంబంధం లేదన్న వాదనతోనే ఉన్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి వివాదంపైనా కెసి వేణుగోపాల్ బుధవారం చర్చించనున్నారు. కాగా కొండా సురేఖ మాత్రం ఢిల్లీలో లాబీయింగ్‌కు సిద్ధపడ్డారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను, ఎఐసిసి ఇతర పెద్దలను కలిసి తన గోడు వినిపించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలిసింది.
జోరుగా పలువురి లాబీయింగ్
త్వరలో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ జరుగుతుందన్న ప్రచారం నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి ఢిల్లీకి చేరుకుని పార్టీ పెద్దలను కలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇటీవల ఢిల్లీలో పార్టీ ముఖ్యులను కలిసి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారని తెలిసింది. ఇక విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం తమ ఇరువురికీ ఎన్నికల ముందు పార్టీ అధికారంలోకి రాగానే మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామన్న హామీ ఇచ్చారని చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాతే పునర్ వ్యవస్థీకరించవచ్చని, ఈలోగా కొండా సురేఖ వివాదానికి తెర పడాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.
42 నామినేటెడ్ పదవులపైనా నేడు చర్చ
రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల పదవులపైనా బుధవారం పార్టీ అధిష్టానంతో సిఎం, పిసిసి చీఫ్, ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, భట్టి విక్రమార్క చర్చించనున్నారు. సుమారు 42 కార్పొరేషన్ల నామినేటెడ్ పదవులపై చర్చించి అధిష్టానం నుంచి అనుమతి పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇకపోతే ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా గడువు ఉంది కాబట్టి అభ్యర్థుల ఎంపిక అంశం తర్వాత చర్చించవచ్చని తెలిసింది.

గణేష్ ఉత్సవాలు సజావుగా నిర్వహించాలి

మొదటి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహిం చాలని, మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిం చాలని సూచిం చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్, డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.
పటిష్ట భద్రత -- ట్రాఫిక్ నియంత్రణ
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్స్, యాంటీ-థెఫ్ట్ బృందాలతో నిరంతర నిఘా ఉంచాలని, శాంతిభద్రతలు, మత సామరస్యాన్ని కాపాడాలని మంత్రి చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ వాలంటీర్లను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్ అధికారులు 24 గంటలపాటు పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రోడ్డు మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, ఫాగింగ్, బయో టాయిలెట్లు, బేబీ పాండ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. కీలక ప్రాంతాల్లో 24 గంటల వైద్య శిబిరాలు, అంబులెన్సులు, డాక్టర్లు, మందులతో కూడిన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో శిక్షణ పొందిన గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, టూరిజం శాఖ లైఫ్‌బోట్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో ఊరట

మొదటి తరువాయి

తీర్పుపై హైడ్రా కమిషనర్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసిన విషయం విదితమే. ఈ కేసు మంగళవారం విచారణకు వచ్చింది. హైడ్రా కమిషనర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రాజీవ్ శర్దర్ సుదీర్ఘ వాదనలు వినిపించారు. అనంతరం డివిజన్ బెంచ్ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను నవంబరు 3కు వాయిదా వేసింది.
కేసు పూర్వాపరాలు..
సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని జీఎల్ ఆర్ 243లో 119 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బీ-2 భూములుగా పేర్కొన్న వీటిని ఆస్పత్రులు, పాఠశాలలు.. ఇలా రాష్ట్ర ప్రభుత్వ అవసరాల నిమిత్తం సికింద్రాబాద్ కంటోన్మెంట్ కేటాయించింది. వీటి హక్కుదారుగా రాష్ట్ర ప్రభుత్వం ఉండటమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యతలు కూడా తీసుకుంటుంది. జులై 18న తిరుమలగిరి -- అల్వాల్ ప్రాంతంలోని ఈ 119 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఇది ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు కూడా ధ్రువీకరించారు. ఇందుకు సంబంధించిన కో ఆర్డినేట్స్, గూగుల్ ఎర్త్‌మీద క్లియర్‌గా మార్కు చేస్తూ కేఎంఎల్ ఫైల్ ఇచ్చారు.
3 కిలోమీటర్ల దూరం..
మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం లోతుకుంట సర్వే నంబరు 1, 2లో ఉన్న ప్రయివేటు భూములకు, 243 జీ ఎల్ ఆర్ నెంబరులో ఉన్న 119 ఎకరాల ప్రభుత్వ భూమికి మధ్య దూరం 3 కిలోమీటర్ల వరకూ ఉందని హైడ్రా చెబుతూ వస్తోంది. లోతుకుంట సర్వే నంబరు 1, 2 లో అనుమతులు తెచ్చుకుని జీఎల్ ఆర్ నెంబర్ 243లోని ప్రభుత్వ భూమిలో శాంతశ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణాలు చేపడుతోంది. ప్రభుత్వ భూమిని తమదిగా చెబుతూ హైకోర్టును ఆశ్రయించడమే కాకుండా కంటెంప్ట్ కేసు కూడా హైడ్రాపై వేసింది. వ్యక్తిగతంగా హైడ్రా కమిషనర్‌పై కూడా కంటెంప్ట్ కేసు వేసింది. ఈ కేసు విచారణలో హైకోర్టు సింగిల్ జడ్జి పలు వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి ఏవీ రంగనాథ్ ను తప్పించి, ఆ స్థానంలో మరొకరిని నిమించాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఈ ఆదేశాలను హైకోర్టు డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది.

నీట్ నిరసనల కేసులు కొట్టివేత

మొదటి తరువాయి

సమయంలో తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై విచారణ మాత్రం కొనసాగాలని స్పష్టం చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యాబాగ్చీ, జస్టిస్ వి మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించిన సుప్రీంకోర్టు.. విద్యార్థుల భవిష్యత్తును ఒక్క ఎఫ్ఐఆర్ ఆధారంగా దెబ్బతీయకూడదని అభిప్రాయపడింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన వ్యక్తీకరణ హక్కు ఒక రాజ్యాంగబద్ధమైన హక్కు అని, నిరసనల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ నేరస్థులుగా చూడడం సరైన విధానం కాదని కోర్టు పేర్కొంది. అయితే ఈ ఉపశమనం అందరికీ వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇప్పటికే హత్య, అత్యాచారం, హింసాత్మక దాడులు, ఆస్తుల ధ్వంసం వంటి తీవ్రమైన కేసుల్లో నేరచరిత్ర ఉన్నవారు, నిరసనల సందర్భంగా అలాంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం విచారణ కొనసాగాలని ఆదేశించింది. అలాంటి వ్యక్తులపై ప్రత్యేక ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో విద్యార్థులపై నమోదైన కేసులను కొనసాగించే ఉద్దేశం లేదని తెలిపింది. అయితే తీవ్రమైన నేరచరిత్ర ఉన్నవారిపై మినహాయింపు ఉండాలని కోరగా, సుప్రీంకోర్టు కూడా అదే దిశగా నిర్ణయం తీసుకుంది. ఈ తీర్పు విద్యార్థులకు లభించిన ముఖ్యమైన న్యాయ విజయమని నీట్ ఉద్యమానికి మద్దతు తెలిపిన సంస్థలు పేర్కొన్నాయి.
5న నిరసనలు విరమణ : సీజేపీ
నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ఈ నెల 5వ తేదీన ఢిల్లీలో నిర్వహించాలని ప్రకటించిన నిరసన ర్యాలీని విరమించుకుంటున్నట్లు సీజేపీ ప్రకటించింది. సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కోర్టు జారీ చేసిన తాజా ఆదేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ సహ-కన్వీనర్ సౌరవ్ దాస్ ధర్మాసనానికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తుందని ఆశిస్తున్నామని, అమలు ప్రక్రియను నిశితంగా గమనిస్తామని సంస్థ పేర్కొంది. వాస్తవానికి ఉపాధ్యాయ దినోత్సవమైన సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించాలని సీజేపీ ముందుగా ప్రకటించింది. నీట్ పరీక్ష రద్దు తర్వాత ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలు, జులై నెలలో జరిగిన నిరసనల్లో పోలీసుల చర్యలకు గురైన వారు ఈ ర్యాలీలో పాల్గొనాల్సి ఉందని సంస్థ తెలిపింది. అయితే తాజా న్యాయ, ప్రభుత్వ పరిణామాలతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేసింది.

ఉక్రెయిన్‌పై డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా దాడులు..

12 మంది మృతి.. మృతుల్లో ఒక భారతీయుడు



రష్యా-ఉక్రెయిన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడికి దిగింది. రాజధాని కీవ్‌తోపాటు ఒడెశాపై డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 12 మంది మరణించినట్లు సమాచారం. మృతుల్

పెండింగ్ లో ఉన్నటువంటి 8500 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

-రెవెన్యూ రికవరీ యాక్ట్ ను రద్దు చేస్తూ జీవో నెంబర్ 9 ను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

-తెలంగాణ అమరవీరుల స్థూపం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన లేకపోతే జాతీయ రహదారుల దిగ్బంధం చేస్తాం.

--డాక్టర్. శ్రీనివాస్ గౌడ్,



దేవరకొండ సెప్టెంబర్ 1 (మహాప్రభ) సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్. దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలుగా లిపెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు ప్రదర్శిస్తూ మొండివైఖరి చూపిస్తుందని, ప్రభుత్వానికి అమ్మిన భూముల ద్వారా వేరే రకాలుగా వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తే కమిషన్లు వచ్చేటటువంటి కాంట్రాక్టర్లకు, టెండర్దారులకు పనులు అప్పజెప్పి విద్యార్థులకు చదువుకోడానికి పెండింగ్ బకాయిలు ఇవ్వకుండా విద్యకు దూరం చేసేటటువంటి పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని స్కాలర్షిప్లు పొందేటటువంటి బహుజన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. వీరిని ఇబ్బంది పెట్టొద్దని జీవో నెంబర్ 9ని రద్దు చేస్తూ, రెవెన్యూ రికవరీ యాక్ట్ ను ఉపసంహరించుకోవాలని లేనియెడల జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, పున్న భిక్షమయ్య, మునగాల గణేష్ , మల్ల యాదవ్ ,బీసీ సంఘం నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ

ప్రధానోపాధ్యాయులకు అందజేసిన విద్యాధికారి శ్రీహరి



గాంధారి: సెప్టెంబర్ 01 (మహాప్రభ)

మండల కేంద్రంలోని పాఠశాలలకు ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి శ్రీహరి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సహాయ కార్యక్రమ నిర్వాహకులు ప్రసన్నకుమార్, సమూహ సమన్వయకర్త గొర్రె రాములు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు వడ్ల శారద, సమూహ సహాయకులు లక్ష్మీదేవి, సవిత, స్వప్న, వనిత, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంగం సభ

సభను విజయవంతం చేయాలని పిలుపు



గాంధారి: సెప్టెంబర్ 01 (మహాప్రభ)

గాంధారి మండల కేంద్రంలోని హారాలే గార్డెన్స్ లో బుధవారం నిర్వహించనున్న జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంగం సభను విజయవంతం చేయాలని గాంధారి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కమ్మరి సురేష్ చారి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అవుసుల రాజు చారి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. బుధవారం హారాలే గార్డెన్స్ లో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఐక్య సమావేశానికి కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేరడుగొమ్ములో బీజేపీ నేతలు అరెస్ట్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 1 (మహాప్రభ)

నేరేడు గోమ్ము మండల పరిధిలోని మండలానికి చెందిన బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు బిజెపి జిల్లా అధ్యక్షుడు నీ కలిసేందుకు నల్లగొండ వెళ్తున్న నాయకులను నేడు గుమ్మ ఎస్సై నాగేంద్రబాబు అదుపులోనికి తీసుకున్నారు. నేరేడు గోమ్ము మండల అధ్యక్షుడు నగిళ్ళ ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భౌతిక దాడుల కు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కానీ చేస్తుందని ఆరోపించారు. పార్టీ కార్యాలయంపై దాడి త్రియంగా ఖండించారు

దేవరకొండలో 67,442 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ





-రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సంక్షేమానికి పెద్దపీట.. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు

--వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గమనిస్తున్నారుగత ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు..

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల మంజూరు

-కేసీఆర్ వెయ్యి రోజుల్లో ప్రజల కోసం చేసిందేమిటి? రూ.22 కోట్ల మేర జీతభత్యాలు తీసుకున్నారంటూ బాలు నాయక్ ఫైర్..

-ప్రతిపక్ష హోదాను గాలికి వదిలేసి.. బిల్లా--రంగా కేటీఆర్, హరీష్ రావులను గాలికి తిప్పుతున్న కేసీఆర్

-నువ్వు 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ పల్లి మండలంలో ఒక్క తారు రోడ్డు వేసిన నేను ఇప్పుడే రాజీనామా చేస్తా..

-"దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై ఫైర్" అయిన ఎమ్మెల్యే..

దేవరకొండ సెప్టెంబర్1(మహా ప్రభ)

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గమాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూసినా పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం పేదల రేషన్ కార్డుల విషయంలో నిర్లక్ష్యం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టి, ఇప్పుడు స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నాం. ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం" అని బాలు నాయక్ అన్నారు.

"బిరేవంత్ రెడ్డి ప్రజా పాలన వెయ్యి రోజులు.. దేవరకొండలో బిస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.."

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. పేదలకు సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, కొత్త రేషన్ కార్డులు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సంక్షేమ పథకాలులి తదితర అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

"గతంలో రేషన్ కార్డు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన పేదలకు ఇప్పుడు వారి చేతుల్లోనే స్మార్ట్ రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకు చేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం"లి అని అన్నారు.

వెయ్యి రోజుల్లో కేసీఆర్ చేసిందేమిటి? ప్రజలకు దూరంగా ఉంటూ రూ.22 కోట్ల మేర జీతభత్యాలు తీసుకున్నారని బాలు నాయక్ ఫైర్

బి.ఆర్.ఎస్. అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై ఎమ్మెల్యే బాలు నాయక్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

"కేసీఆర్ వెయ్యి రోజుల ప్రజా పాలనను ప్రశ్నించే నైతిక హక్కు కోల్పోయారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యతను గాలికి వదిలేసి, ప్రజలకు దూరంగా ఉన్నారు. కానీ పదవికి సంబంధించిన జీతభత్యాలు మాత్రం తీసుకున్నారు. వెయ్యి రోజుల్లో సుమారు రూ.22 కోట్ల మేర జీతభత్యాలు తీసుకున్నారని" ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి సమస్యలపై పోరాడాల్సి ఉండగా, ప్రతిపక్ష హోదాను సైతం పట్టించుకోకుండా రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. "కేసీఆర్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం మానేసి.. బిల్లా--రంగా కేటీఆర్, హరీష్ రావులను గాలికి తిప్పుతున్నారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్షం ఎక్కడ ఉంది? ప్రజల కోసం బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారు?"అంటూ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటికి పరిష్కారాలు చూపుతూ ముందుకు సాగుతుంటే.. బిఆర్,ఎస్. నాయకులు మాత్రం గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. "కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే బిఆర్,ఎస్. నాయకులు విమర్శలు చేస్తున్నారు. ప్రజలు మాత్రం ఎవరు పనిచేస్తున్నారో.. ఎవరు మాట్లాడుతున్నారో స్పష్టంగా గమనిస్తున్నారు"అని దేవరకొండ నియోజకవర్గంలోని బి.ఆర్.ఎస్. నాయకులపై ఎమ్మెల్యే బాలు నాయక్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై మాట్లాడటం హాస్యాస్పదం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీఏపల్లి సహా దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం"లి అని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు, కొత్త రేషన్ కార్డులులి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

"ప్రజల కళ్లలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పేద కుటుంబానికి రేషన్ కార్డు అంటే కేవలం ఒక కార్డు కాదు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, ఆ కుటుంబానికి సామాజిక భద్రతకు ఒక ఆధారం. అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది"అని బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గానికి తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ (రెవెన్యూ) , ఆర్డిఓ, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహా, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, అన్ని మండలాల తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం అనుమతి లేని సభలు,

ర్యాలీలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి, ఐపీఎస్.,

- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జిల్లాలో "30 పోలీస్ యాక్ట్-1861" అమలులి

- ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, భారీ సమావేశాలకు అనుమతి లేదులి

- ప్రశాంత వనపర్తి కోసం ప్రజలందరూ పోలీసుశాఖకు సహకరించాలి

మహాప్రభ న్యూస్ వనపర్తి

జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగించడం, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం, అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నివారించడం లక్ష్యంగా సెప్టెంబర్ – 1 నుంచి సెప్టెంబర్ – 30 వరకు "30 పోలీస్ యాక్ట్–1861" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ప్రజల శాంతిభద్రతలకు భంగం



కలిగించే అవకాశమున్న ఎలాంటి కార్యక్రమమైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు, భారీ స్థాయి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, "30 పోలీస్ యాక్ట్" నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత మరియు సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినట్లయితే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ తెలిపారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జెసిబి వాహనం కొనుగోలు చేసిన శ్రీను నాయక్‌కు అభినందనలు

-నూతన వాహనం డెలివరీ అందజేసిన జి. భాస్కర్ రెడ్డి

దేవరకద్ర సెప్టెంబర్ 1 మహాప్రభ దేవరకద్ర నియోజకవర్గం

చిన్నచింతకుంట మండలం గోప్యా నాయక్ తండాకు చెందిన శ్రీను నాయక్ నూతన జెసిబి వాహనాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని జెసిబి షోరూమ్‌లో జరిగిన కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) సోదరులు జి. భాస్కర్ రెడ్డిని శ్రీను నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జి. భాస్కర్ రెడ్డిని శ్రీను నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జి. భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీను నాయక్ నూతన జెసిబి వాహనం డెలివరీని స్వీకరించారు. ఈ సందర్భంగా జి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీను



నాయక్‌కు నూతన జెసిబి వాహనం కొనుగోలు చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించి, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గోప్యా నాయక్ తండా కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ సర్పంచ్ చంద్రు నాయక్, 1వ వార్డు సభ్యుడు జైరాం నాయక్, 3వ వార్డు సభ్యురాలు శివమ్మ, పర్దిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బురానప్ప, భోజ్య నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, హనుమంతు నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన సర్పంచుల ఫోరం డిండి మండల అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 1 (మహా ప్రభ)
దేవరకొండ నల్గొండ జిల్లా డిండి మండలం పరిధిలోనే తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి గ్రామపంచాయతీని స్వతంత్ర రెవెన్యూ గ్రామంగా ప్రకటించి, ఆయా గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ గ్రామ హోదా కల్పించాలి. చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటుకి. రెవిన్యూ గ్రామ హోదా లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు. భూములకు సంబంధించిన రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్కులు, ధరణి/భూ రికార్డులు, భూ సర్వే, ఇతర రెవెన్యూ సేవల కోసం సమీపంలోని మరో రెవెన్యూ గ్రామంపై ఆధారపడాల్సి వస్తోంది. దీనివల్ల గ్రామ ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు, సమయం మరియు ఖర్చు పెరుగుతున్నాయి. అని ఆయన అన్నారు.కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి గ్రామపంచాయతీని ప్రత్యేక రెవెన్యూ గ్రామపంచాయతీగా/రెవెన్యూ గ్రామంగా గుర్తించి, ఆయా గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ రికార్డులు, సరిహద్దులు మరియు అవసరమైన పరిపాలనా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ప్రధానంగా



కోరుతున్న డిమాండ్లు:
1. రాష్ట్రంలోని ప్రతి నూతన గ్రామపంచాయతీకి ప్రత్యేక రెవెన్యూ గ్రామ హోదా కల్పించాలి.
2. ఆయా గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ రికార్డులు, గ్రామ సరిహద్దులు ఏర్పాటు చేయాలి.
3. భూ సర్వే మరియు భూ రికార్డులను సంబంధిత గ్రామం పేరుతోనే నిర్ణయించాలి
4. గ్రామ ప్రజలకు అవసరమైన రెవెన్యూ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలి.
5. నూతన గ్రామపంచాయతీలకు ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు మరియు పరిపాలనా సౌకర్యాలు కల్పించాలి.ప్రతి గ్రామానికి ప్రత్యేక గుర్తింపుప్రతి గ్రామ ప్రజలకు సులభమైన పరిపాలన" అనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నూతన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వం తక్షణమే తగిన ఉత్తర్వులు జారీ చేయాలని. ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికివినతి పత్రం సర్పంచఫోరం డిండి మండల అధ్యక్షులు. చింతల పూడి భాస్కర్ రెడ్డి అందజేశారు.

కాంగ్రెస్ కార్యాలయం ముట్టడించిన బీజేపీ నాయకులు!?

-బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడికి నిరసనగా వనపర్తిలో ఆందోళన!!
-శాంతియుత నిరసనకారులను అరెస్టు చేయడం అన్యాయం: బీజేపీ నాయకులు!!

మహా ప్రభ న్యూస్ వనపర్తి
హైదరాబాద్‌లోని తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ దాడి రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలను ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తోందని విమర్శించారు. రాజకీయ విభేదాలను చర్చలు, వాదోపవాదాల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప దాడులు, హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, దాడిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల భద్రత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు, ఇంటెలిజెన్స్



వ్యవస్థలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని డిమాండ్ చేశారు.
శాంతియుత నిరసనకారుల అరెస్టును ఖండించిన బీజేపీ
కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని బీజేపీ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులు, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం ఏకపక్ష వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్ని రాజకీయ పార్టీలకు సమాన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును ప్రభుత్వం, పోలీసులు గౌరవించాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కార్యాలయాలపై భౌతిక దాడులకు పాల్పడితే ఇకపై సహించేది లేదని, దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి, రాష్ట్రంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కల్పన,రాష్ట్ర మహిళా మోర్చా నాయకులు అలివేల ,జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు,యువమోర్చా జిల్లా అధ్యక్షులు అరవిందు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్,మాజీ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, కంటెన్టెంట్ కౌన్సిలర్స్ గోపీనాథ్,కంచరవి, తిరుపతయ్య,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి,మోహన్ సాగర్,పట్టణ ఇంచార్జ్ చిన్న రాయుడు,యువ మోర్చా నాయకులు నవీన్, చింతకాయల శివ,చందు, కడమంచి శివ,వెంకటేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

ఆంజనేయుని సన్నిధిలో ఆధ్యాత్మిక సౌరభం భక్తిశ్రద్ధల మధ్య 'హనుమ శతకం' పుస్తక ఆవిష్కరణ

దేవరకద్ర, సెప్టెంబర్ 1 (మహాప్రభ):
శ్రావణ మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకద్ర మండల పరిధిలోని చిన్నరాజమూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తరాది మఠం మఠాధికారులు, పండితులు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ ప్రవచనం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. శ్రీరామ భక్తుడైన ఆంజనేయస్వామి మహిమను, సుందరకాండలోని విశిష్టతను పండితులు వివరించడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. అనంతరం మరికల్ వాస్తవ్యులు, ఆర్‌టీడీ తెలుగు పండితులు, కవి కే. బాలస్వామి రచించిన 'హనుమ శతకం' పుస్తకాన్ని భక్తులు, పండితులు, ఆలయ





ధర్మకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. ఆంజనేయస్వామి భక్తి, మహిమ, ధర్మనిష్ఠ, పరాక్రమాన్ని కీర్తిస్తూ రచించిన ఈ పుస్తకం భక్తులకు ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందిస్తుందని పలువురు పేర్కొన్నారు. శ్రీరామ నామస్మరణతో మనసుకు శాంతి.. హనుమంతుని స్మరణతో జీవితానికి ధైర్యం' అనే భావనను ప్రతిబింబించేలా సాగిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోపాలచారి, రామాచారి, రాఘవేంద్రచారి, హనుమేష్‌చారి తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, ప్రవచనం, పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపు కి "జలసిరి" పథకం

ఎంపీడీఓ శైలజారాణి, సర్పంచ్ ప్రతిమ

రామగిరి,, సెప్టెంబర్ 1 (మహాప్రభ):
భూగర్భ జలాల పెంపుకే జలసిరి పథకమని ఎంపీడీఓ బద్రి శైలజ రాణి,సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు అన్నారు. మంగళవారం రత్నాపూర్ గ్రామంలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మెగా పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో రెండో ఫామ్ ఫండ్ నిర్మాణం పనులను



సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు,ఎంపీడీవో బద్రి శైలజా రాణి తో కలిసి ప్రారంభించారు.వి.బి.జి రామ్.జి ఉపాధి హామీ పథకం కింద ఈ నిర్మాణం జరుగుతుందన్నారు.12 మీటర్ల పొడవు,12 మీటర్ల వెడల్పు,2 మీటర్ల లోతుతో నిర్మాణం జరుగుతుంది.రూ.1.27 లక్షల నిధులు మెటీరియల్ కొరకు కేటాయించారు.260 మస్టర్లు కేటాయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి ఏ.పీ.ఓ వరకొల్ల.మౌనిక,ఉపాధి టి.ఏ మల్కా అఖిల,సెక్రటరీ గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి పాల్గొన్నారు.

పొడ్చన్‌పల్లిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ పంచమ వార్షికోత్సవం

--పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి



పాపన్నపేట సెప్టెంబర్.01(మహా ప్రభ)
పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుకమాత (ఎల్లమ్మ తల్లి) దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన విలేకరులతో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం నాయకులను అభినందించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిమ్మయ్య గారి గురుమూర్తి గౌడ్,శ్రీనాథ్‌రావు,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి,కొండల్ రెడ్డి, శ్రీనివాస్,పవిత్ర దుర్గయ్య, రఘు,ప్రభుగౌడ్, పాపయ్య,వినయ్ దేవయ్య,దేవరెడ్డి,గోపాల్, లింగం,దుర్గయ్య, యేసులు,కృష్ణ,నరేష్, ప్రశాంత్,నవీన్,శివ, వెంకట్,ముజ్జు,ఇమ్రాన్ గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న దేవరకద్రలో బీఆర్ఎస్ ధర్నా

దేవరకద్ర, సెప్టెంబర్ 1 మహా పభ
మహా ప్రభ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు



నియోజకవర్గంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, యువత సమన్వయంతో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో, సమన్వయంతో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల సమస్యలపై తమ గళాన్ని వినిపించాలని ఆయన సూచించారు.
స్థలం: ఈశ్వర వీరప్పయ్య స్వామి కాంప్లెక్స్ ముందు
సమయం: ఉదయం 10 గంటలకు
"మన బలం కార్యకర్తలు... మన శక్తి యువత... ప్రజల సమస్యల పరిష్కారమే మన లక్ష్యం" అనే నినాదంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు.
ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
మాజీ ఎమ్మెల్యే, దేవరకద్ర

ఆపదలో అండగా నిలిచిన సర్పంచ్ లపంగి నరసింహా.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 1(మహాప్రభ)
చింతపల్లి మండలం. పరిధిలోనే మంగళవారం రాంరెడ్డిపల్లి: గ్రామానికి చెందిన పగిల్లా కొండయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ వెంటనే స్పందించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక. సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ లపంగి నరసింహ మాట్లాడుతూ.గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయం అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే తన లక్ష్యమని తెలిపారు. కష్టకాలంలో ప్రజలకు తోడుగా ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు కారింగ నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శీను, వార్డు సభ్యులు భీమనగోని యాదయ్య, పగిల్లా వంశీ, సిరిపంగి శ్రీను,నిలయ్య, బేత జంగయ్య, సిరిపంగి శ్రీను, పగిల్లా వెంకులు తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం పట్ల హర్షం



మెదక్ జిల్లా -01సెప్టెంబర్(మహాప్రభ)

.తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జనరల్ సెక్రటరీ,మెదక్ జిల్లా ప్రెసిడెంట్ చేగుంట మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు తొడుపునూరి రాజన్న తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్గా ప్రమాణ స్వీకారం పట్ల మెదక్ జిల్లా చిన్నశంకరంపేట శ్రీ జ్యోతిర్మయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ వనం నర్సింలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఎంపిక పట్ల అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లాలోని మెడికల్ షాపు యాజమాన్యుల సమస్యలను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు.

పొడ్చన్‌పల్లిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ పంచమ వార్షికోత్సవం

పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి



మెదక్ జిల్లా -01సెప్టెంబర్ 01(మహాప్రభ)

పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుకమాత (ఎల్లమ్మ తల్లి) దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విలేకరులతో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం నాయకులను అభినందించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిమ్మయ గారి గురుమూర్తి గౌడ్,శ్రీనాథ్‌రావు,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి,కొండల్ రెడ్డి, శ్రీనివాస్,పవిత్ర దుర్గయ్య, రఘు,ప్రభుగౌడ్, పాపయ్య,వినయ్ దేవయ్య,దేవరెడ్డి,గోపాల్, లింగం,దుర్గయ్య, యేసులు,కృష్ణ,నరేష్, ప్రశాంత్,నవీన్,శివ, వెంకట్,ముజ్జు,ఇమ్రాన్ గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన నక్క చిన్న రాములు అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంటారెడ్డి తిరుపతి రెడ్డి స్పందించారు.



రామాయంపేట సెప్టెంబర్ 1 మహాప్రభ

స్థానిక BRS నాయకుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైలారం బిక్షపతి, బసవయ్య, చింత విఠల్, కంది రాజిరెడ్డి, మైలారం రవి, శ్రీనివాస్, నక్క శంకర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

2వ. వార్డ్ ప్రధాన రహదారి సమీపం లో నూతన బస్సు షెల్టర్ నిర్మాణం.

-20 సంవత్సరాల కల నెరవేర్చిన బిజెపి కౌన్సిలర్ అశోక్ యాదవ్



తూప్రాన్, సెప్టెంబర్ 1(మహాప్రభ)

తూప్రాన్ మున్సిపల్ పరిధి రెండవవార్డు ప్రధాన రహదారి సమీపంలో నూతనంగా బస్సు షెల్టర్ ను రెండవ వార్డ్ కౌన్సిలర్ చందా అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. మున్సిపల్ 2 లక్షల నిధులతో చక్కటి బస్సు షెల్టర్ ను నిర్మాణం చేయుటకు శ్రీకారం చుట్టారు. గత 30 సంవత్సరాలుగా నెరవేరని కళ బీజేపీ కౌన్సిలర్ చందా అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నెరవేరడం చాలా సంతోషమని పరిధి లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో చందా కృష్ణ యాదవ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకాల విత్తనాలను సాగు చేస్తున్న రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్

-సెప్టెంబర్ 10లోగా ఆన్‌లైన్ నమోదుకు అవకాశం.

మెదక్ జిల్లా -01సెప్టెంబర్ (మహాప్రభ).

సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకాల విత్తనాలను సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా నిర్ణీత గడువులో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించిందని,2026 సెప్టెంబర్ 10లోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని నమోదు చేసుకున్న అర్హత కలిగిన రైతులకు మాత్రమే క్వింటాల్‌కు రూ. 500 బోనస్ వర్తిస్తుందని
ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకాల జాబితాలో మొత్తం ఏడు వరి రకాలు ఉన్నాయి.
తెలంగాణ సోనా (ఆర్ ఎన్ ఆర్ 15048),
సాంబ మశూరి (బి పి టి 5204),కె ఎన్ యం 1638, ఎచ్ యం టి సోనా, జై శ్రీరామ్ డబ్ల్యూ జి ఎల్ 44, కె ఎన్ యం 7715,ఈ ఏడు రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేస్తున్న రైతులు మాత్రమే ఈ నమోదు ప్రక్రియకు సంబంధించిన అర్హత పొందుతారని,సన్న రకాల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తమకు సమీపంలోని విత్తన డీలర్‌ను సంప్రదించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా



ఉంచుకోవాలి. అవసరమైన పత్రాలు పట్టాదారు పాస్‌బుక్ ఆధార్ కార్డు విత్తనాల కొనుగోలు రసీదు ఈ పత్రాలతో సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు తీసుకుని సాగు చేస్తున్న రైతులు, సొంత విత్తనాలు వాడుతున్న రైతులు, పరిశోధన స్థానాల నుండి విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలను పరిశీలించిన అనంతరం, అర్హత ఉన్నవారు ఏ ఈ ఓ వద్ద "రైతు ధృవీకరణ పత్రం" సమర్పించి నమోదు చేసుకునే అవకాశం కల్పించారు.రైతులు ఈ ప్రక్రియను చివరి నిమిషం వరకు వాయిదా వేయకుండా ముందుగానే పూర్తి చేసుకోవడం మంచిది. నమోదు చేసుకోవడానికి చివరి తేదీ: 10-09-2026. గడువు దాటిన తర్వాత నమోదు విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అర్హులైన రైతులు వెంటనే సంబంధిత విత్తన డీలర్ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సన్న రకాల వరి సాగుకు సంబంధించిన వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరుతోంది. సన్న రకాల వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందేందుకు నమోదు ప్రక్రియ కీలకం కావడంతో రైతులు అవసరమైన పత్రాలతో వెంటనే నమోదు చేసుకోవాలని మెదక్ ఏ ఓ శ్రీనివాస్ సూచించారు.

పంటల నమోదు పక్కాగా చేపట్టాలి.

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జిల్లా,-01సెప్టెంబర్ (మహాప్రభ).

జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మంగళవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని, ప్రతి రైతు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, సాగు విధానం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో 6.9 శాతం పంట నమోదు పూర్తయినట్లు



వివరించారు. పంటల నమోదు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పంటల నమోదు ఆధారంగానే రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, పంటల కొనుగోలు, తదితర ప్రయోజనాలు అందే అవకాశం ఉన్నందున నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు.

రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి, పంటల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.
క్షేత్రస్థాయిలో పంటల నమోదును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నమోదైన వివరాలు వాస్తవ సాగుకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించాలని సూచించారు. పంటల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 30 వరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర వివరాలను సంబంధిత శాఖకు అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసీల్దార్, తులసి రామ్ ,స్థానిక సర్పంచ్, నరసింహారెడ్డి, ఏ ఈ ఓ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మీ మాటలకు.. మీ 1000 రోజుల పాలనే సమాధానం.

-కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు మానండి.. హామీల అమలుపై దృష్టి పెట్టండి..

-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ధ్వజం.

మెదక్ జిల్లా -01సెప్టెంబర్ (మహాప్రభ).

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మైకు దొరికిన ప్రతిసారీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు."నంది ఎవరో.. పంది ఎవరో మీ వెయ్యి రోజుల పాలనే తేటతెల్లం చేస్తోంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలకు దిగడం ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదన్నారు.తెలంగాణ ఉద్యమానికి



రథసారథిగా నిలిచి ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన నాయకులు కేసీఆర్ అని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో సాగునీరు, ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలతో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారని గుర్తుచేశారు. వెయ్యి జన్మలెత్తినా కేసీఆర్ చేసిన పనులను చేయడం సాధ్యం కాదని అన్నారు. తెలంగాణ చరిత్ర నుంచి కేసీఆర్ పేరును చెరిపివేయడం ఎవరి తరమూ కాదన్నారు.హామీల అమలు ఏదీ?కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పూర్తిస్థాయి రుణమాఫీ, రైతుబంధు, మహిళల సంక్షేమం, నిరుద్యోగ భృతి తదితర హామీల పరిస్థితి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ప్రచార ఆర్భాటాలను కాకుండా తమ జీవితాల్లో మార్పు తీసుకొచ్చే పనితీరును కోరుకుంటున్నారని అన్నారు.పేదల ఇళ్ల కూల్చివేతే అభివృద్ధా?హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చడం, మూసీ ప్రాజెక్టు పేరుతో భూ సమస్యలు సృష్టించడం అభివృద్ధి కాదని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సూర్యుడిపై ఉమ్మివేస్తే అది తిరిగి మీముఖంపైనే పడుతుందని, కేసీఆర్‌పై చేస్తున్న విమర్శలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఎదురుదెబ్బగా మారతాయని అన్నారు. కేసీఆర్‌పై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

తూప్రాన్‌లో ఆస్తి నేరాలపై నిందితుడు అరెస్టు

తూప్రాన్ సెప్టెంబర్ ,1(మహాప్రభ)

ఇటీవల తూప్రాన్ పట్టణంలో జరిగిన షట్టర్ లిఫ్టింగ్ దొంగతనం కేసులో నిందితుడిని కూడా సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అతని కదలికలను సాంకేతికంగా ట్రాక్ చేసి అరెస్ట్ చేయడం జరిగిందని సీఐ వెంకట రాజా గౌడ్ మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మామిడి శ్రీకాంత్ (31) మఠంపల్లి సూర్యాపేట జిల్లాకు చెందిన సదరు నిందితుడు అప్పటికే నల్గొండ జైలులో ఉన్న నేపథ్యంలో, మెదక్ కోర్టులో ప్రొడ్యూస్ చేసి, అనంతరం సిద్దిపేట జైలుకు తరలించడం జరిగింది.తూప్రాన్ లో జరిగిన వరుస దొంగతనాలు కేసు విషయంలో సీసీ కెమెరాల ఫుటేజీ,సాంకేతిక ఆధారాలు మరియు ఇతర దర్యాప్తు పద్ధతుల ద్వారా నిందితులను గుర్తిస్తూ తూప్రాన్ పోలీసులు ఆస్తి నేరాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.అదేవిధంగా,ప్రస్తుతం అరెస్ట్ చేసిన నిందితుడి నుంచి బైక్,గ్యాస్ సిలిండర్ తదితర చోరీ



సొత్తును రికవరీ చేయడంతో పాటు,అతనికి సంబంధించి ఇతర నేరాల్లో కూడా ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.నిందితుడి విచారణలో వెలుగులోకి వచ్చే సమాచారం, సీసీ కెమెరా ఆధారాలు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ తూప్రాన్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో జరిగిన ఇతర పెండింగ్ ఆస్తి నేరాలను కూడా ఛేదించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇప్పటికే పలు కేసుల్లో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసిన తూప్రాన్ పోలీసులు,దర్యాప్తులో వెలుగులోకి వచ్చే ఇతర కేసులను కూడా త్వరలోనే ఛేదిస్తామని తెలిపారు.
ప్రజలకు పోలీసుల భరోసా
"తూప్రాన్ పట్టణంలో నేరస్తులకు చోటు లేదని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ప్రతి నేరాన్ని సీరియస్‌గా తీసుకుని,సీసీ కెమెరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని సీఐ పేర్కొన్నారు.ప్రజల భద్రతకు తూప్రాన్ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గంగరాజు,యాదగిరి పీసీలు మహేష్ కృష్ణ గోవర్ధన్ సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ క్యాంటీన్‌కు అడుగులు..

పోలీస్ అసోసియేషన్ విజ్ఞప్తిపై ఎస్పీ సానుకూల స్పందన.



మెదక్ జిల్లా -01సెప్టెంబర్ (మహాప్రభ).

జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం దిశగా మెదక్ జిల్లాలో పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఎన్నికైన మెదక్ జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావును కలిసి మెదక్ జిల్లాలో పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి విజ్ఞప్తిపై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. క్యాంటీన్ ఏర్పాటు విషయమై ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాంటీన్ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన బాధ్యతలను సీఐ సందీప్‌రెడ్డి, ఆర్ఐ శైలేందర్‌కు అప్పగించారు.జిల్లా పోలీసు సిబ్బందికి అవసరమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా క్యాంటీన్ ఏర్పాటు చేయడం ద్వారా మరింత సౌకర్యం కలగనుందని పోలీస్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

దేవరకొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం

జెండా ఊపి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



దేవరకొండ సెప్టెంబర్ 1(మహా ప్రభ)

పేద ప్రజలకు అత్యవసర వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రికి 'సమాచార హక్కు ప్రచార్ సమితి' రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, డీసీహెచ్ఎస్ మాతృ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై, జెండా ఊపి అంబులెన్స్ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద రోగులకు సకాలంలో అత్యవసర వైద్యం అందేలా ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడటం, అత్యవసర సమయాల్లో పేద రోగులకు అండగా నిలవడమే తమ సంస్థ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, ఆర్‌టీఐ కమిటీ సభ్యులు ఎస్.కె. కైసర్, ఎం. నరేష్, లక్ష్మీనారాయణ, హరీష్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, అరుణ్, అఫ్రోజ్ తదితరులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వినాయక చవితి, నిమజ్జనం కోసం ముమ్మర ఏర్పాట్లు

- రోడ్లపై మొరంతో గుంతల పూడ్చివేతకు ప్రణాళికలు



రామాయంపేట సెప్టెంబర్ 1 మహాప్రభ

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో రాబోయే వినాయక చవితి పండుగ మరియు గణేష్ నిమజ్జనోత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది.

ముఖ్య ఏర్పాట్లు

– ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల ఊరేగింపు, భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఉన్న రహదారులపై గుంతలను మొరంతో పూడ్చివేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేశారు.

– దీంతో పాటు వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముమ్మరంగా ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు మరియు శానిటేషన్ పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

పాలకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ పండుగ వాతావరణంలో పట్టణ ప్రజలందరూ ప్రశాంతంగా, సురక్షితంగా ఉత్సవాలు జరుపుకోవాలనే లక్ష్యంతోనే ఈ ముందస్తు ఏర్పాట్లు రూపొందించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కమీషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అత్యాశ.. భయం.. తొందరపాటు..

సైబర్ నేరగాళ్లకు ఆయుధాలు.

-ఒక్క క్లిక్‌తో.. జీవితాన్ని మార్చేస్తున్న సైబర్ మోసాలు.

-అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు చెక్ : ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్.

మెదక్ జిల్లా -01సెప్టెంబర్ (మహాప్రభ)

చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు.. ప్రపంచమే అరచేతిలోకి వచ్చినట్టే. బ్యాంకింగ్ నుంచి షాపింగ్ వరకు.. నగదు బదిలీల నుంచి ప్రభుత్వ సేవల వరకు అన్నీ క్షణాల్లో జరిగిపోతున్నాయి. అయితే, ఇదే ఆధునిక సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఒక్క ఫోన్‌కాల్.. ఒక్క లింక్.. ఒక్క ఓటీపీ.. జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్మును క్షణాల్లో ఖాళీ చేసే పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రజలు కాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తేనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు.

సైబర్ నేరగాళ్ల ప్రధాన లక్ష్యం మన నమ్మకం, భయం, అత్యాశ, తొందరపాటు అని ఎస్పీ తెలిపారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఖాతా బ్లాక్ అవుతుందని భయపెట్టడం.. పోలీసులమంటూ కేసు నమోదైందని బెదిరించడం.. ఉద్యోగం, లోన్, లాటరీ, భారీ బహుమతుల పేరుతో ఆశ చూపించడం వంటి కొత్తకొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్నిసార్లు తెలిసిన వ్యక్తుల ఫొటోలు, పేర్లను సోషల్ మీడియాలో ఉపయోగించి



అత్యవసరంగా డబ్బులు పంపాలని కోరుతున్నారని తెలిపారు. భయంతోనో.. అత్యాశతోనో.. తొందరపాటుతోనో స్పందించిన క్షణమే మోసగాళ్లకు అవకాశం దొరుకుతుందని హెచ్చరించారుబ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. బ్యాంకులు, పోలీసు శాఖ లేదా ప్రభుత్వ సంస్థలు ఫోన్‌లో ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లు అడగవని గుర్తుంచుకోవాలన్నారు. గుర్తుతెలియని లింకులపై క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, ఇతరులకు మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన తర్వాత భయంతో మౌనంగా ఉండొద్దని ఎస్పీ అన్నారు. డబ్బు పోయిన వెంటనే 1930కు కాల్ చేయాలని, ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదు తదుపరి ఖాతాలకు బదిలీ కాకుండా నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి నిమిషం ఆలస్యం కూడా బాధితుడి నష్టాన్ని పెంచే అవకాశం ఉందన్నారు.సైబర్ నేరాల నుంచి రక్షణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని.. ప్రతి కుటుంబం, ప్రతి మొబైల్ వినియోగదారుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేయాలి.. సైబర్ నేరగాళ్లకు అవకాశం ఇవ్వకూడదు. క్లిక్ చేసే ముందు ఆలోచించండి.. వివరాలు చెప్పే ముందు ఒక్కసారి ఆగండి.. అనుమానం వస్తే వెంటనే అప్రమత్తం అవండి.. అవసరమైతే పోలీసులను సంప్రదించండి. ప్రజల అప్రమత్తతే సైబర్ నేరగాళ్లకు అసలైన అడ్డుకట్ట అని ఎస్పీ పేర్కొన్నారు.

నరేంద్ర మోడీ దేశానికి వరగబెట్టిందేమీ లేదు..!!

- ప్రజాస్వామిక చర్యలు చేపడితే ధర్మం, దేశం కోసమా..!!

- బీజేపీ నిరంకుశ వైఖరికి నిదర్శనం!!

-ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా..

-రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసును బేషారతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్

- అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన

-డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనరెడ్డి!!

-- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి!!





మహా ప్రభ న్యూస్ వనపర్తి

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ, అసహన వైఖరికి నిదర్శనమని వనపర్తి డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి మండిపడ్డారు. ఉత్తరాఖండ్‌లో రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి డిసిసి చీఫ్ శివసేనరెడ్డి, శాసనసభ్యులు మేఘారెడ్డి లు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రశ్నించినందుకు కేసులు పెడతారా బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుడి గొంతును అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని అన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. సామాజిక వివక్ష, అంటరానితనం, సమానత్వం, రాజ్యాంగ హక్కుల వంటి అంశాలపై ప్రశ్నించడం నేరం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం.. ప్రశ్నించిన రాహుల్‌గాంధీపైనే కేసు పెట్టడం ఏమిటని శివసేనరెడ్డి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రతిపక్షాన్ని రాజకీయ శత్రువుగా కాకుండా ప్రజాస్వామ్యంలో కీలక భాగస్వామిగా చూడాలని హితవు పలికారు. దేశంలో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఎఫ్ఐఆర్‌లు, బెదిరింపులతో రాహుల్‌గాంధీ గొంతును అణచలేరని.. కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ఆపలేరని శివసేనరెడ్డి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వివాదానికి సంబంధించిన అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. గ్రామ మండల జిల్లా కేంద్రాలల్లో దళితులకు జరుగుతున్న అవమానాలపై యావత్ దళిత సామాజిక వర్గం ఉద్యమించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘు రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పై అవమానించేలా చేసిన చర్యను పార్లమెంటు సాక్షిగా దోషులను శిక్షించాలని ప్రశ్నిస్తే, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.రాముని పేరుతో అక్షింతల పేరుతో దేశ ప్రజలను మోసగించిన పార్టీ బిజెపి అని ఎద్దేవా చేశారు. రెండు సిలిండర్లపై నడుస్తున్న బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి ప్రజలకు మేలు జరిగే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేసేందుకు యావత్ దేశమంతా ప్రయత్నం చేస్తుందని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, చీర్ల జనార్దన్ సాగర్, మున్సిపల్ చైర్మన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, వివిధ మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు పంపిణీ..



మనోహరాబాద్, సెప్టెంబర్ 1 (మహాప్రభ)

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు డ్రెస్సులను గ్రామ సర్పంచ్ మరాటి నాగరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో ముందుగా ప్రాథమిక పాఠశాలలో, అనంతరం పిట్టల వాడలోని పాఠశాలలో అన్ని వర్గాల బాల, బాలికలకు ప్రభుత్వం ఇచ్చిన స్కూల్ యూనిఫామ్ లను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో ఉపసర్పంచ్ నాగమణి, పాలకవర్గం సభ్యులు దీపిక, స్వాతి, ఉదయ్, బిజెపి అధ్యక్షులు ఉసిరికపల్లి రాజు, సీఎ. మంజుల, బిఓ మమత, అధ్యక్షురాలు ఉమారాణి, తదితరులు ఉన్నారు.

గ్రామాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

-అభివృద్ధి పనులను పరిశీలించిన డిఆర్డిఓ దామోదర్ రెడ్డి

గాంధారి: సెప్టెంబర్ 01 మహాప్రభ

గాంధారి మండల ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి కారక్వాడీ గ్రామాన్ని సందర్శించారు. వికసిత్ భారత్ గ్రామీణ గ్రామ పథకం కింద ఇంకుడు గుంతలు, స్వచ్ఛ భారత్ పథకం కింద మురుగునీటి ఇంకుడు గుంతల పనులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, మండల అధికారులు, గ్రామ సర్పంచ్, కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రష్మిక నుంచి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు..

మైసా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్





నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్న ఈ భామ.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. 'మైసా' చిత్రాన్ని 2026 నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించే ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.ఇప్పటివరకు గ్లామర్, లవ్, ఫ్యామిలీ, కామెడీ వంటి విభిన్న పాత్రల్లో కనిపించిన రష్మిక.. 'మైసా'లో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించనుంది. ఇందులో ఆమె గోండ్ గిరిజన మహిళ, తిరుగుబాటుదారిణి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. పాత్ర కోసం రష్మిక తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లోనూ భారీ మార్పులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 'మైసా' కథ గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడి ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, సమస్యలు, పోరాటం వంటి అంశాలను కథలో చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా రష్మిక పాత్ర చుట్టూనే కథనం ఎక్కువగా నడుస్తుందని టాక్. ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని యాక్షన్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనుంది. చేతిలో ఈటె పట్టుకుని కనిపిస్తున్న పోస్టర్ చూస్తే.. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రష్మిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'మైసా'తో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనిల్, అజయ్ సయ్యపురెడ్డి, శ్రీకాంత్ సాతి కలిసి అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. కథకు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలు, గిరిజన నేపథ్యాన్ని ప్రతిబింబించే విజువల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే రష్మికకు 2026 చివరి రెండు నెలలు మరింత ప్రత్యేకంగా మారనున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబలి' చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత కేవలం 42 రోజుల వ్యవధిలోనే 'మైసా' నవంబర్ 27న విడుదల కానుంది.

'మారెమ్మ' ట్రైలర్ రిలీజ్..

మిస్టీరియస్ ఎద్దు మిస్సింగ్‌తో ఊరంతా కలకలం!



మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికే తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది.ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు.అయితే 'మారెమ్మమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో దీపా బాలు కథానాయికగా నటించగా.. వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపలక్ష్మి, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు.ట్రైలర్‌తో సినిమాపై మరింత ఆసక్తిని పెంచిన 'మారెమ్మ' సెప్టెంబర్ 10, 2026న థియేటర్లలోకి రానుంది. గ్రామీణ నేపథ్యంలోని మిస్టరీ, యాక్షన్ కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి.

ఫేక్ ఎన్‌కౌంటర్స్ నేపథ్యంలో

కరీనా - పృథ్వీరాజ్ 'దైరా'

ఆకట్టుకుంటున్న ట్రైలర్!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దైరా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది.ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.



షాలిని పాండే పేరుతో

ఫేక్ ఏఐ వీడియో వైరల్..

తీవ్రంగా స్పందించిన 'అర్జున్ రెడ్డి' హీరోయిన్



సోషల్ మీడియా విస్తృతి పెరుగుతున్న కొద్దీ సెలబ్రిటీలకు సంబంధించిన డీప్‌ఫేక్, ఏఐ జనరేటెడ్ కంటెంట్ కూడా ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే పలువురు సినీ తారలు తమ పేరుతో వైరల్ అయిన మార్ఫింగ్ వీడియోలు, ఫేక్ ఫొటోలపై స్పందించిన విషయం తెలిసిందే. తాజాగా 'అర్జున్ రెడ్డి' ఫేమ్ శాలినీ పాండే కూడా డీప్‌ఫేక్ బారిన పడినట్లు వెల్లడించింది.శాలినీ పాండే పేరుతో సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారడంతో ఆమె దీనిపై స్పందించింది. తన పేరుతో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో పూర్తిగా నకిలీదని, ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రూపొందించారని ఆమె స్పష్టం చేసింది. అందులో కనిపిస్తున్నది తాను కాదని తేల్చి చెప్పింది.టెక్నాలజీని ఉపయోగించి మహిళలను కించపరిచేలా ఇలాంటి ఫేక్ వీడియోలను రూపొందించడం అత్యంత దారుణమని శాలినీ పాండే ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరుతో వైరల్ అవుతున్న వీడియోను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. అలాంటి వీడియోలు కనిపించినప్పుడు వాటిని ఇతరులకు పంపించకుండా, డౌన్‌లోడ్ చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరింది. వీలైనంత త్వరగా ఆ కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రిపోర్ట్ చేయాలని సూచించింది. ఫేక్ కంటెంట్‌ను షేర్ చేయడం వల్ల అది మరింత మందికి చేరే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేసింది. సెలబ్రిటీల ముఖాలను ఉపయోగించి అసలు వ్యక్తులకు సంబంధం లేని వీడియోలు, ఫొటోలను రూపొందించడం ఇటీవలి కాలంలో పెద్ద సమస్యగా మారింది. గతంలో రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, శ్రుతిహాసన్, టబు, ఐశ్వర్య రాయ్ బచ్చన్ తదితర హీరోయిన్ల పేర్లతోనూ డీప్‌ఫేక్ కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.తాజాగా శాలినీ పాండే ఘటన కూడా అదే కోవలోకి చేరింది. దీంతో సెలబ్రిటీల డిజిటల్ భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ఏఐ టెక్నాలజీని సృజనాత్మకంగా ఉపయోగించడంతో పాటు దుర్వినియోగం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా, షాలినీ పాండే 2017లో విజయ్ దేవరకొండ సరసన నటించిన 'అర్జున్ రెడ్డి' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటన, సహజమైన ఎక్స్‌ప్రెషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత 'మహానటి', '118', 'జయేష్‌భాయ్ జోర్దార్', 'మహారాజ్' వంటి చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com